ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.07.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో విస్తారంగా కురిసిన వర్షాలతో అనేక ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు గణనీయంగా పెరిగాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 38 అడుగులకు చేరుకుంది.

2. హైదరాబాద్ హుస్సేన్ సాగర్ నీటిమట్టం దాదాపు పూర్తిస్థాయికి చేరుకోవడంతో వరద నీటిని దిగువకు వదులుతున్నారు.

3. భారీ వర్షాల వల్ల సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం కలిగింది.

4. లష్కర్ బోనాలుగా ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఈరోజు వైభవంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దేశంలో ఎక్కడాలేని బోనాల సంప్రదాయం మనకు మాత్రమే ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

**RAINS :** తెలంగాణలో ఈరోజు కూడా పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల తేలికపాటి జల్లులు పడుతుండగా.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. మొన్న , నిన్న విస్తారంగా కురిసిన వర్షాలకు వాగులు , వంకలు పొంగుతుండగా.. అనేక ప్రాజెక్టుల్లో నీటమట్టాలు గణనీయంగా పెరిగాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 38 అడుగులకు చేరుకుంది. ఈ సాయంత్రానికి 40 అడుగులకు చేరే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు చేరితే భద్రాచలం , చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి జిల్లా అధికారులు సిద్ధంగా ఉన్నారు. మరోవైపు తాలిపేరు , కిన్నెరసాని ప్రాజెక్టులకు కూడా వరద నీరు చేరడంతో గేట్లు తెరిచి దిగువకు నీరు వదులుతున్నారు. కొన్నిచోట్ల వంతెనలపైకి వరద నీరు చేరడంతో ఏజెన్సీ ప్రాంతాల్లోని కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలోని ఉపరితల గనుల్లోకి వర్షపు నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. ఇలా ఉండగా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి

తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. వరదలో నీటమునిగిన పంటపొలాలను మంత్రి పరిశీలిస్తున్నారు. **(PTC, DESK)**

**HUSSENSAGAR :** భారీ వర్షాలతో హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ కి వరద ఉధృతి పెరుగుతోంది. సాగర్ పూర్తి నీటిమట్టం 514 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 513.21 అడుగులుగా ఉంది. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి అధికారులు అప్రమత్తమయ్యారు. హుస్సేన్ సాగర్లోకి చేరుతున్న వరద నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. **(PTC)**

**RAINS-COAL :** విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మంచిర్యాల జిల్లా పరిధిలోని ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది.. భారీగా వర్షం నీరు గనుల్లోకి వచ్చి చేరుతుండడంతో బొగ్గు ఉత్పత్తి జరగలేదని అధికారులు తెలిపారు.. మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలోని శ్రీరాంపూర్, ఇందారం ఓపెన్ కాస్ట్ , కేకే ఓసిపి, రామకృష్ణ పూర్ ఓసిపి లలో రెండు రోజుల నుండి సుమారు 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనితో సింగరేణికి 15 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అధికారులు భావిస్తున్నారు. **(PTC)**

**RAINS MANCHERIAL :** వర్షాల వల్ల మంచిర్యాల జిల్లాలోని శ్రీపాదసాగర్ ఎల్లంపల్లి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతంలో ఉన్న కడెం ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తడంతో ఎల్లంపల్లి జలాశయానికి వరద నీరు వస్తోంది. ఎల్లంపల్లి నీటి నిలువ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటిమట్టం 6.3677 టీఎంసీలకు చేరుకుంది. ఇన్ ఫ్లో 15 వేల 701 క్యూసెక్కులుగా ఉంది. **(PTC)**

**RAINS ASIFABAD :** ఆసిఫాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం ఈ రోజు కొంత తెరపి ఇచ్చింది. నిన్న ఉదయం నుండి ఈ ఉదయం వరకు జిల్లా వ్యాప్తంగా సగటున 63 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. కాగా జిల్లాలోని అనేక వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తో కలిసి వరద ప్రాంతాలు పరిశీలించారు. అడ ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రాజెక్టు కొంత కుంగిపోవడంతో అధికారులు ప్రాజెక్టు వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. **(PTC)**

**RAINS KHAMMAM :** ఖమ్మం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల కల్లూరు పెద్ద చెరువు అలుగు పారుతోంది. దీంతో ఇరువైపులా గ్రామాలకు నిన్నటి నుంచి అధికారులు రాకపోకలు నిలిపివేశారు. **(PTC)**

**RAINS WARANGAL:** వరంగల్ జిల్లాలో గడిచిన 24 గంటల్లో సగటున 36.7 మిల్లీమీటర్ల మోస్తరు వర్షపాతం నమోదు అయింది. దుగ్గొండి మండలంలో 84.8 మిల్లీమీటర్ల భారీ వర్షం నమోదు కాగా, నల్లబెల్లిలో తక్కువగా 38.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. **(PTC)**

**RAINS JANGOAN :** జనగామ జిల్లాలో రెండు రోజులు కురిసిన వర్షాలతో పత్తి పంటకు కొంత ఊరట కలిగినట్లయింది. జిల్లాలో సగటున 18.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యధికంగా చిలుపూర్ మండలంలో 32 మిల్లీమీటర్లు, అత్యల్పంగా నర్మెట మండలంలో 2.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. **(PTC)**

**RAINS NALGONDA :** నల్గొండ జిల్లాలో నిన్న సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లా అంతటా 462.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. **(PTC)**

**RAINS MEDAK** : మెదక్ జిల్లాలోని 18 మండలాల్లో సాధారణ వర్షపాతం.. రేగోడు , మనోహర్ బాద్ మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. **(PTC)**

**MADHYAMANERU** ఫ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మన్వాడలోని శ్రీ రాజరాజశ్వేర మధ్యమానేరు జలశయానికి 115 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జలశయం పూర్తి సామర్థ్యం 27.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.57 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు చెప్పారు.**(PTC)**

**LASKHAR BONALU :** లష్కర్ బోనాలు గా ప్రసిద్ధి గాంచిన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఈ రోజు వైభవంగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే తరలివస్తున్న భక్తులతో ఆలయ పరిసరాలు కోలాహలం గా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు తెల్లవారుజామున హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కుటుంబ సమేతంగా అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. **(PONNAM BYTE)**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించి బోనాల వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ**..(KISHAN BYTE)**

రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయానికి 200 వందల సంవత్సరాల చరిత్ర ఉందని లక్ష్మణ్ అన్నారు. మహంకాళీ అమ్మవారిని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దర్శించుకున్నారు. **(PTC)**

**ADD LASKHAR BONALU :** మంత్రి సీతక్క , బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అమ్మవారికి బోనం సమర్పించారు.

**GURUPOURNAM:** ఈరోజు గురుపౌర్ణమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా జరుగుతున్నాయి.సాయిబాబా ఆలయాలన్నీ భక్తులతో రద్దీగా మారాయి. వేకువజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు. సామూహిక సత్య వ్రతాలు నిర్వహించారు.

**KISHANREDDY :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు గురుపౌర్ణమి సందర్భంగా నల్గొండ లోని శంకర్ మట్ ఆలయాన్ని సందర్శించారు. బాగ్ అంబర్పేటలోని సాయిబాబా ఆలయాన్ని కూడా కిషన్ రెడ్డి దర్శించుకున్నారు. బాగ్ లింగంపల్లిలోని వివేకానంద కన్యాకుమారి సేవా కేంద్ర ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్యశాలను కిషన్ రెడ్డి ప్రారంభించారు. సోమాజిగూడలోని జయగార్డెన్ లో జరిగిన సికింద్రాబాద్ జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కూడా కిషన్ రెడ్డి పాల్గొన్నారు.**(DD)**

**AWARD :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగేళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కవి, కథకుడు జూకంటి జగన్నాథంకు రాష్ట్రప్రభుత్వం దాశరథి కృష్ణమాచార్య పురస్కారం ప్రకటించింది. ఈనెల 24 న జూకంటి జగన్నాథంకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. అవార్డు కింద ఆయనను లక్షా వేయి నూట పదహార్ల నగదు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించనున్నారు. ఈ సందర్భంగా జూకంటి జగన్నాథంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు., జూకంటి జగన్నాథం ను సన్నిహితులు మట్టి కవి అని పిలుస్తారు. మూడు దశాబ్దాల ఆయన కవితా ప్రస్థానం ప్రజలను మేలుకొలిపేలా సాగింది. ఇప్పటివరకు జగన్నాథం 11 పురస్కారాలు పొందారు. **(PTC)**

**CYBER MOSAM :** ఉద్యోగాల కల్పన పేరుతో లోకల్ యాప్ లో ప్రకటనలు ఇచ్చి సైబర్ మోసాలకు పాల్పడిన ఐదుగురు అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్ కు చెందిన రమ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రత్యేక పోలీసు బృందం రంగంలోకి దిగి అనంతపురం జిల్లా కు చెందిన ఐదుగురిని అరెస్టు

చేసిందని ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద ల్యాప్ టాప్, ఐదు మొబైల్స్, బ్యాంక్ అకౌంట్స్ సీజ్ చేశామని చెప్పారు. **(PTC)**

**VIDYUTH PRAJAWANI :** విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఇకనుంచి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జనగామ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వేణుమాధవ్ తెలిపారు. **(PTC)**